# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం 6 అక్టోబర్ 2023

FRIDAY, OCTOBER 6, 2023

RANGAREDDY









బహిరంగ సభకు హాజరైన జనం



కళాకారిణి ఆటపాట..

## సిద్దాపూర్‌లో ఐటీహబ్


సెంటర్ స్ప్రెడ్‌లో..


**మరోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి** తెస్తే సిద్దాపూర్‌లోని 300 ఎకరాల్లో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో కలిసి రూ.270కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన ప్రగతి నివేదన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. త్వరలోనే షాద్‌నగర్ నియోజకవర్గంలో కృష్ణా నీళ్లను పారించి తీరుతామన్నారు. ఐదు రిజర్వాయర్ల నిర్మాణాల పనులు జరుగుతున్నాయని, ఈ ప్రాంత ప్రజానీకం సహకరిస్తే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నుంచే నీరందిస్తామన్నారు. కోర్టులో కాంగ్రెస్ కేసులు వేస్తూ ప్రగతిని అడ్డుకుంటుంటే.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కృష్ణా నీళ్లలో తెలంగాణ వాటాను తేల్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. 55ఏండ్లు అధికారం ఇస్తే కాంగ్రెస్ ఎందుకు నీళ్లు తేలేక పోయిందని ప్రశ్నించారు. ప్రతిపక్షాల మోసపూరిత ప్రకటనలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. తొమ్మిదేండ్లలో షాద్‌నగర్ నియోజకవర్గంలో రూ.4,669.41కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మరింత ప్రగతి జరుగాలన్నా.. ప్రజా సంక్షేమం కొనసాగాలన్నా మరోసారి అంజయ్య యాదవ్‌ను గెలిపించుకోవాలన్నారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ)

*షాద్‌నగర్‌కు కృష్ణానీళ్లు అందించి తీరుతాం*

*55 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నీళ్లు ఎందుకు తేలేకపోయింది*

*కాంగ్రెస్ కేసులు వేసి ఆగం చేస్తుంటే.. బీజేపీ నీటి వాటాను తేల్చకుండా మోసానికి పాల్పడుతున్నది*

*మోసాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలు బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేయాలి*

*తొమ్మిదేండ్లలో షాద్‌నగర్ నియోజకవర్గంలో రూ.4,669.41 కోట్ల ప్రగతి*

*అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే అంజయ్యయాదవ్‌ను మళ్లీ గెలిపించాలి*

*షాద్‌నగర్ ప్రగతి నివేదన సభలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్*

*నియోజకవర్గంలో రూ.270కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన*



షాద్‌నగర్‌లో మహిళకు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

## కాంగ్రెస్‌కు షాకుల మీద షాకులు

- నియోజకవర్గంలో నిట్టనిలువున చీలిన పార్టీ శ్రేణులు
- ప్యారాచూట్ నేతకు టికెటిస్తే ఊరుకునేది లేదంటున్న సుంకిరెడ్డి వర్గం
- ఏడాదిన్నరగా పార్టీని కాపాడుకుంటూ వచ్చిందెవరని ప్రశ్న
- నాలుగు మండలాల్లో విస్తృతంగా సమావేశాల నిర్వహణ


8


బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వని నేతలను మాత్రమే నమ్ముకొని మనుగడ సాధిస్తున్న కాంగ్రెస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. తాజాగా కల్వకుర్తి కాంగ్రెస్‌లో వర్గపోరు రాజుకున్నది. నియోజకవర్గంలో గత ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్న ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి టికెట్ ఖరారవుతుందనే ఆశతో పార్టీ శ్రేణులు ఉన్నాయి. కానీ రాత్రికి రాత్రే బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లోకి రావడంతో పార్టీలో చీలికలు మొదలయ్యాయి. పార్టీని నమ్ముకున్న వారిని కాదని, రాత్రికి రాత్రే కండువా మార్చిన వారి చేతిలో టికెట్ పెట్టే దుస్థితిని ఆ పార్టీ నేతలే ఎండగడుతున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి వర్గం నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున సమావేశాలు నిర్వహిస్తున్నాయి.

-సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ)/ఆమనగల్లు



సమావేశం నిర్వహిస్తున్న సుంకిరెడ్డి

## నేటి నుంచి 'ముఖ్యమంత్రి అల్పాహారం'

**రావిర్యాలలో ప్రారంభించనున్న మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి**

రంగారెడ్డి, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని 'రావిర్యాల' ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి శుక్రవారం ఉదయం 8.30 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఇప్పటికే ఉదయం వేళల్లో రాగిజావను అందిస్తుండగా..మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో పాటు అందిస్తున్నారు. ఈ రెండింటికి మధ్యలో ఇకపై అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందించనున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని అన్ని స్థాయిల విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంపై విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.